# జ్ఞాపిక



పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు
త్రిపురనేని రామస్వామి
గుడిపాటి వెంకట చలం
విశ్వనాథ సత్యనారాయణ
జొన్నల సూర్యనారాయణమూర్తి
నార్ల వెంకటేశ్వరరావు
'బాలబంధు' బి.వి.
చలపాని ప్రసాద్, రుద్రజ్వాల
కె.జి. సత్యమూర్తి,
అనామధేయుడు
ఆత్రేయ, వేలూరి, కాటూరు
జాలాది, ఎర్రోజు
నండూరి, ద్వా.నా. శాస్త్రి
పద్మశ్రీ ఎస్.వి. రామారావు
ఇంకా ఎందరెందరో.........
నాటి, నేటి, రేపటి గుడివాడ
కవుల కవితా విహార వాటిక

తాతా రమేశ్‌బాబు

# జ్ఞాపిక

తరతరాల గుడివాడ ప్రాంత శత కవితలు

సంపాదకుడు

## తాతా రమేశ్‌బాబు

ఎ.ఆర్.బుక్స్,
14/161-2, స్టేషన్ రోడ్, గుడివాడ - 521 301.
సెల్ : 9441518715,
email : rbtata60@gmail.com



జ్ఞాపిక
తరతరాల గుడివాడ ప్రాంత శత కవితలు

సంపాదకుడు : తాతా రమేశ్‌బాబు

ప్రచురణ నెం.3

ప్రథమ ముద్రణ : 2011

ప్రతులు : 1000

ముఖచిత్రకారుడు : తాతా రమేశ్‌బాబు
అట్టపైన : 'ఛందాలిక' (తైలవర్ణం)
అట్టవెనుక :'అజంతా శిల్పం' (తైలవర్ణం)

వెల : రూ. 100/-

*డి.టి.పి. :* తాతా జానకి, సెల్ : 9491730673

*ప్రచురణ :*
*ఎ.ఆర్.బుక్స్,* గుడివాడ

ముద్రణ :

*ప్రతులకు,*
తాతా జానకి,
14/161-2, స్టేషన్ రోడ్, గుడివాడ - 521 301.
సెల్ : 9441518715, email : rbtata60@gmail.com

# విషయసూచిక

ధన్యజీవులు ........................................................................ - 07
ప్రవేశిక ........................................................................ - 08
యువ మిత్రులతో కొద్దిక్షణాలు.......................................................... -10
*నాటి కవుల విభాగం*
1. మైరావణ చరిత్రము - మాదయ్యకవి .............................-15
2. కొన్ని పద్యములు - దగ్గుపల్లి దుగ్గయ్య .............................-16
3. రాజశేఖర చరిత్రము - మాదయ్యగారి మల్లన ..........................-17
4. నలచరిత్ర - సిరిప్రెగడ ధర్మన్న .............................................-18
5. బసవవిజయము - తుమ్మలపల్లి నాగభూషణం
6. పద్యములు - దిట్టకవి రామచంద్రుడు .....................................-19
7. గీతగోవిందము - ఉప్పలూరి కనకయ్య ....................................-20
8. తెలుగునాడు - దాసు శ్రీరాములు .........................................-21
9. పద్యము - కాశీ కృష్ణాచార్యులు,
10. ప్రతకల్పము - త్రిపురనేని గోపాలకృష్ణ చౌదరి .........................-22
11. వీరగంధము - త్రిపురనేని రామస్వామి .....................................-23
12. నా యావశ్యకములు - వేలూరి శివరామశాస్త్రి .........................-24
13. పద్యము - జంధ్యాల సుబ్రమణ్యశాస్త్రి,
14. అన్వేషణ - గుడిపాటి వెంకట చలం .......................................-25
15. మాతృభూమి - కాటూరు వెంకటేశ్వరరావు ...............................-26
16. మా స్వామి - విశ్వనాథ సత్యనారాయణ ...................................-27
17. లోకమాన్య బాలగంగాధరతిలక్ నిర్యాణము - జంధ్యాల శివన్నశాస్త్రి -28
18. వేములవాడ భీమకవి - సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రి .........-29
19. కృతి - విన్నకోట మాధవరావు ............................................. - 30
20. అలంకార పుష్పాంజలి - అడుసుమిల్లి నారాయణరావు ...............-31
21. ఓ కవీ - కాకాని నరసింహారావు ..........................................-32
22. తారావళి - కోగంటి దుర్గా మల్లిఖార్జునరావు ...........................-33
23. కృషీవలుడు - త్రిపురనేని చలమయ్య, ప్రసాదరావు ....................-34
24. కులమేలా మతమేలా - సూరపనేని శోభనరావు ..........................-35
25. నార్లవారి మాట - నార్ల వెంకటేశ్వరరావు .................................-36
26. అశ్రుతర్పణము - తుమ్మలపల్లి వెంకటరత్నం ...........................-37
27. బోసు వీరుఁడు - జాస్తి వెంకట నరసయ్య ................................-38
28. ఉపద - తుమ్మలపల్లి శివరావు ...............................................-39
29. తెలంగాణా స్వాతంత్ర్య సమరగాథ - ఎర్రోజు మాధవాచార్యులు ....-40
30. మినీ కవితలు - వల్లభనేని వెంకటాద్రి .................................- 41
31. అద్దంలో బొమ్మ - 'బాలబంధు' బి.వి. నరశింహారావు ................-43
32. నీతి పద్యాలు - కోడూరి శ్రీరాములు ......................................-44
33. విజయగీతము - డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావు .................-45
34. నల్లమోతువారి మాట - నల్లమోతు భగవన్నారాయణ ..................-46
35. నడుముకట్టి అడుగువేయి - సూరపనేని మనోరమాదేవి ..............-47
36. మనసు పద్యాలు - ఆత్రేయ .................................................-48
37. మునిసిపల్ పన్నులు - కొడాలి దామోదరయ్య ..........................-49
38. తల్లి మనసు - గోపరాజు హైమవతి .......................................-51
39. కొమ్ము బలం - కస్తూరి నరశింహమూర్తి ................................-52
40. హరివిల్లు - నందూరి రామమోహనరావు .................................-53
41. కవిత్వం - వద్దెర చండీదాస్ ................................................-54
42. గీతాంజలి - ఎన్.వి. రామానుజాచార్యులు ...............................-55
43. అవతారిక - త్రిపురనేని వెంకటేశ్వరరావు ...............................-56
44. బాల్యము - బండారు ప్రసాదరావు ..........................................-58
45. గురుస్తుతి - అట్లూరి పొన్నయ్య చౌదరి ..................................-59
46. సంధ్య - యలమంచిలి శ్రీరాములు
47. ప్రశంస - మలిరెడ్డి పట్టాభిరామిరెడ్డి .......................................-60
48. అనుగుబాట - యెర్నేని శేషమాంబ .........................................-61
49. జీవితయాత్ర - కవి వర్మ ....................................................-62
50. హెచ్చరిక - అంకెం రామానుజయ్య ..........................................-64
51. పద్యోపహారము - సుంకర శివరామయ్య ..................................-65
52. పద్యరత్నములు - దోమతోటి ఎలీషా ......................................-66
53. కలవారిబాబు - భాగవతుల సుందరి .......................................-67
54. దేవుడికొలుపు - పార్లపల్లి లక్ష్మీనర్సారెడ్డి ..............................-68

55. ఆశీస్సుమములు - మల్లంపల్లి రామలింగేశ్వర శర్మ ...................-70
56. వరకట్నం - సీత .......................................................-71

***నేటి కవుల విభాగం***

57. స్వాతంత్ర్య జ్యోతి - అక్కినేని నాగేశ్వరరావు ............................-73
58. ఆదర్శ దర్శనం - జోస్యుల సూర్యనారాయణమూర్తి ..................-75
59. ధార్మికమూర్తి - నూతులపాటి రాఘవరావు ............................-76
60. ఆత్మజ్ఞానము - తుమ్మల లక్ష్మయ్య ....................................-77
61. నరుడో! భాస్కరుడా! - కె.జి. సత్యమూర్తి ................................-78
62. ఖైదు కవిత - చలసాని ప్రసాద్ .......................................-80
63. (అ)కాల గడియారం - జాలాది .......................................-81
64. నేటి భారతం - పులవర్తి కోర్నేలియస్ .................................-82
65. జీవి - ఎస్.వి. రామారావు ...............................................-83
66. ముందురోజు మేల్కొంటుంది - శ్రీపతి .................................-84
67. బాటసారి - కె.యస్. అప్పారావు ..................................- 85
68. సంతృప్తి సమాజం - బండారు రాధాకృష్ణ .............................-87
69. చేనేత చెలికాడ - మహాత్మ ...........................................-88
70. ఆధ్యాత్మిక లహరి - జంధ్యాల వేంకటశాస్త్రి ............................-89
71. పుస్తకం - ద్వా.నా. శాస్త్రి .................................................-90
72. కవికాంత వృత్తము - సుంకర అప్పాజి ..................................-91
73. ఎక్కుబెట్టిన పాట - రుద్రజ్వాల ...........................................-94
74. ఓ వేకువ కోసం - ఓ వెన్నెల కోసం - పి. చంద్రశేఖర అజాద్ ......-95
75. సగటు మనిషి - వెన్నా వల్లభరావు .....................................-96
76. జీవనోత్సాహం - ఆకుల మల్లేశ్వరరావు ................................-98
77. 'అ'క్షర 'జ్ఞాపిక' - తాతా రమేశ్‌బాబు ....................................-99
78. రహదారి - వీరంకి బుల్లెయ్య .........................................-101
79. చెణుకులు - పొట్లూరి ఏసుప్రసాద్ ..................................- 102
80. భాష - ప్రాతూరి మోహన సత్య ప్రసాద్ ..............................-103
81. మినీ కవితలు - వసుధ ................................................-104
82. అమ్మ - ఘంటా సాధు సుభాకర్ .......................................-105
83. అమ్మ ప్రేమ - మిరియాల శేఖర్‌బాబు .................................-107
84. సామాజిక శాస్త్రవేత్తలు కావాలి - బండారు సురేష్ .................-108
85. ఆడాళ్ళు మీకు జోహార్లు - గుత్తికొండ అహల్యాదేవి .................-109
86. నవయువకా ఎటువైపు? - వెనిగళ్ళ కృష్ణప్రసాద్ .....................-110
87. ఈ చీకటి శతాబ్దం సాక్షిగా.. - అనామధేయుడు ......................-111
88. కన్నతల్లి భరతమాత కన్నీరిడుతోంది - పాత శ్యామ్ ...............-112
89. నిర్భాగ్యులు - మణిమిత్ర ..............................................-113
90. ఉద్యమాంధ్రప్రదేశ్ - కాకొల్లు బాలాజి ...............................-114
91. యన్.ఆర్.ఐ - పి. సాహితీప్రియ .......................................-115

***రేపటి కవుల విభాగం***

92. అమ్మాయిలం మేం అమ్మాయిలం - తాతా జ్ఞాపిక ................-117
93. జీవకారుణ్యం - తాతా అనామిక .......................................-118
94. ప్రతి రోజూ - తాతా వేంకటేశ్వరరావు ................................-119
95. అందం - చుక్కా నాగ దుర్గా ప్రసాద్ ..................................-120
96. అందరి ఉగాది - జేబు శ్వేత ..........................................-121
97. సృష్టికి చెట్టు అందం - వెలగాడ పార్వతి ..............................-122
98. పిల్లల గమ్యం - శీలం వాసవి .........................................-123
99. తస్మాత్ జాగ్రత్త - చవల లతాశ్రీ .......................................-124
100. అమ్మ పేరు - నగిరెడ్డి హేమలత .....................................-125
కవుల జీవిత పరిచయం ....................................................-127
గుడివాడ వైభవం సమీక్ష ..................................................-153
పంచరత్నములు , పద్యము..................................................-157
సంపాదకుని పరిచయం ....................................................-159

త్వరలో.......

1.జోరాశర్మ - నూటపదహార్లు, మినీకవిత

2. పి.చంద్రశేఖర అజాద్ - అడవి, కథలు

3.తాతా రమేశ్‌బాబు - పగటివేషాలు-సామాజికాంశాలు

4. పి.చంద్రశేఖర అజాద్ - మా ఇంటిమీద ఆకాశం, నవల

# ధన్యజీవులు

ధనం, కవిత్వం కోసం వ్యయం చేసిన వారు ధన్యజీవులు–నందూరి రామకృష్ణమాచార్య

ఈ పుస్తకం ప్రచురించటానికి ఆర్థిక సహకారం అందించిన ధన్యజీవులు.

డా॥ ద్వా.నా.శాస్త్రి., హైదరాబాద్.
పెదమల్లు ఆంజనేయులు,
కామాక్షి రియల్ ఎస్టేట్స్ (విష్ణు విలాసిని అనుబంధ సంస్థ), గుడివాడ.
డా॥ మలిరెడ్డి వీర వెంకట నాగిరెడ్డి, M.Sc.,M.Phil.,Ph.D., గుడివాడ.
యలమంచిలి వెంకటమురళీకృష్ణ, ,B.Tech, సీతారామా రేడియో స్టోర్స్, గుడివాడ
బొగ్గరపు తిరపతయ్య, గుడివాడ.
వి.మురళీకృష్ణ , మండల రెవెన్యూ అధికారి, గుడివాడ
బొప్పన గోవర్ధనరావు, గుడివాడ.
అడపా వెంకటరమణ (బాబ్జీ), గుడివాడ.
పరిశె వెంకటేశ్వరరావు, గుడివాడ.
పువ్వాడ తిక్కనసోమయాజి, విజయవాడ

మరియు ఈ సంకలనంలోని కవులకు గౌరవ పారితోషికం అందించిన ధన్యజీవులు.

దిట్టకవి శ్యామసుందర శర్మ, గుడివాడ.
దినవహి ఉమాశంకర్, గుడివాడ.
పొట్లూరి ఏసుప్రసాద్, గుడివాడ.
మాగంటి వీరభద్రరావులు గుడివాడ,
గార్లకు ధన్యవాదాలతో.........................

*తాతా రమేశ్‌బాబు.*



# ప్రవేశిక

ది 07.07.2011 న సాహితీ సేవాపరంగా నేను ఇచ్చిన ప్రకటన–

"గత శతాబ్దాల ఆంధ్రదేశాన్ని ప్రభావితం చేసిన విశిష్ట వ్యక్తులంతా గుడివాడ పరిసర ప్రాంతాలలో పుట్టారనేది ఒక చారిత్రక సత్యం. ఇక్కడి సాహిత్యరంగం విజయపథాన పయనిస్తూ, యువత భవితకు బాటలు పరచి వెలుగు నింపిందన్న విషయం లోక విదితం. అందుకే ఈ ప్రాంత 'నాటి – నేటి – రేపటి' కవుల కవితలను **"జ్ఞాపిక"** పేర ఒక కవితా సంకలనాన్ని తీసుకువస్తున్నాను.

గుడివాడ, మరియు పరిసర ప్రాంతాలకు చెందిన కవులు, ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడ వున్నా వారి కవితలు ఈ సంకలనంలో ప్రచురించబడతాయి. ఈ ప్రాంత కవుల **'మొదటి కవితాసంకలనం'** గా వెలువడనున్న **"జ్ఞాపిక"** ను కవిమిత్రుల, కవిత్వాభిమానుల, కవిపోష కుల హృదయాలలో పదిలపరచేందుకు ఈ సమాచారాన్ని మీ మిత్రులకు కూడా అందచేయ కోరుతున్నాను.

**సంకలనం కోసం కవితలు పంపే కవులకు సూచనలు:**

1. కీర్తిశేషులయిన కవులచే రచింపబడిన ముద్రిత, అముద్రిత కవితలను "నాటి కవుల" విభాగంలోనూ 2. ఈ సంకలనం కోసం రచించిన ప్రస్తుత కవుల కవితలను "నేటి కవుల" విభాగంలోనూ 3. యువకవులు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు రచించిన కవితలను "రేపటి కవుల" విభాగంలోనూ ప్రచురింపబడతాయి. 4. ఈ సంకలనంలో చేర్చుకొనే కవితల తుది నిర్ణయం నాదే 5. ప్రచురించిన ప్రతి కవికీ, ఈ పుస్తక ఆవిష్కరణ సభలో గౌరవ పారితోషిక సత్కారం చేయబడుతుంది. 6. కవితా శీర్షిక, కవిపేరు, రచనాకాలం, పుట్టినతేదీ, ఊరు, తల్లిదండ్రుల పేర్లు, ఫోటో, రచనలు, ప్రోత్సాహకులు, చిరునామా (ఫోన్ నెం., ఈ మెయిల్) పంపాలి.

**హామీ పత్రం**

....................అను కవిత నేను స్వయంగా రచించినది. 'జ్ఞాపిక' కవితా సంకలనంలో ప్రచురణార్థం పంపుతున్నాను. ఈ కవిత దేనికీ అనువాదము, అనుసరణ కాదని, ప్రచురణకై ఎవరికి పంపబడలేదని హామీ ఇస్తున్నాను. పై వివరాలు యదార్థమని ధృవీకరిస్తున్నాను.

హామీపత్రం జతచేసి ది. 05-08-2011, శుక్రవారం లోగా నా చిరునామాకు పంపవలసినదిగా మనవి. ఆ తరువాత స్వీకరించబడవు"

ఈ ప్రకటనను అంతర్జాల పత్రికలు పుస్తకం.నెట్, 64 కళలు. కామ్, మరియు సాక్షి దినపత్రిక, సూర్య దినపత్రిక, వార్త దినపత్రిక, ఆంధ్రభూమి దినపత్రిక, ప్రజాశక్తి దిన పత్రిక,

ఈనాడు దినపత్రిక, సన్‌ఫ్లవర్ దినపత్రికలు తమ జిల్లా వార్తలలో ప్రచురించాయి. ధన్యవాదాలు. కాగా గుడివాడ, పరిసర ప్రాంతాల పాఠశాలలకు, కళాశాలలకు కొరియర్ ద్వారా ఇదే ప్రకటనను పంపాను. దాదాపు 60 మందికి పైగా నేటి కవులను స్వయంగా కలసిగాని ఫోన్‌ద్వారా గాని తమ కవితలు ఇవ్వమని అభ్యర్థించటం జరిగింది. ఎక్కువ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కనీసం తమ సిబ్బందికి కూడా తెలియచేయలేదని, ఆయా ఉపాధ్యాయులు నాతో చెప్పటం జరిగింది.

'నేటికవుల' విభాగంలో 35 మంది కవుల కవితలు ప్రచురించాను. 'రేపటి కవుల' విభాగంలో చేర్చటానికి స్పందనలేదు. వ్యక్తిగతంగా మా పాఠశాల విద్యార్థులచే 2008లో నిర్వహించిన బాలకవి సమ్మేళనం నుండి మరియు ఈ సంకలనం కోసం మా పిల్లలు రాసిన 9 కవితలను ప్రచురిస్తున్నాను. రేపటి కవులు గుడివాడ వారే! పరిసరాల వారు స్పందించలేదు.

ఇహ 'నాటి కవుల' విభాగానికి ప్రయత్నం మొదలెట్టిన తరువాత 56 మంది కవుల కవితలు సేకరించాను. గుడివాడలో పుట్టిన, కొంతకాలం జీవించిన పరిసర ప్రాంత కవులను, గుర్తించి వారి కవితలను ఇందులో చేర్చాను. జన్మదినాది వివరాలు సేకరించ గలిగినంత వరకూ ప్రకటించగలిగాను. నా దృష్టికి రాని నాటి కవులు చాలామంది ఉండవచ్చు. తెలిసిన వారు వారి ముద్రిత, అముద్రిత కవిత్వాన్ని వ్యక్తిగత వివరాలను నాకు అందిస్తే మలి ముద్రణ లో కూర్చగలను.

జ్ఞాపిక

ఇది తరతరాల గుడివాడ ప్రాంత శత కవిత.

ఈ ప్రాంత కవుల కవిత్వాన్ని పరిచయం చేయటమే ప్రధాన లక్ష్యం.

జూన్ 2011లో చరిత్ర, భాష, సాహిత్యం, రంగస్థలం నేపథ్యంగా 'గుడివాడ వైభవం' పుస్తకాన్ని ప్రచురించాను. ఇది రెండవ పుస్తకం. త్వరలో 'పగటివేషాలు-సామాజికాంశాలు' పేరుతో మూడవ పుస్తకాన్ని ప్రచురించి, నా మూడు దశాబ్దాల 'గుడివాడ' అనుబంధాన్ని పదిలపరచుకోవాలనుకుంటున్నాను. ఈ గాలి పీల్చి, నేలమీద నడుస్తూ, ఈ గడ్డమీద అన్నం తింటున్న నేను, నా కుటుంబ సభ్యులు గుడివాడకు ఇంతకంటే ఏమివ్వగలం, ఇలాగైనా కొంత రుణం తీర్చుకోవడం తప్ప.

పుస్తక ముద్రణకు పాక్షిక ఆర్థిక సహాయమందించిన 'ధన్యజీవుల'కు కృతజ్ఞతలు. తమ కవితలు పంపిన కవులకు కవిత్వాభినందనలు. ఇందులో ఉపయుక్తమైన గ్రంథరచయితలకు, ప్రచురణకర్తలకు, నన్ను ప్రోత్సహిస్తున్న మంగళగిరి ఆదిత్యప్రసాద్, కె.యస్.అప్పారావు, పి.చంద్రశేఖర అజాద్‌లకు కృతజ్ఞతలు.



# యువ కవిమిత్రులతో కొద్ది క్షణాలు.........

ఈ చరాచర సృష్టిలో 87 లక్షల జీవరాశులున్నాయని, ఇందులో పదిశాతం మాత్రమే గుర్తించగలిగామని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇందులో ఉత్కృష్టమైన జీవి మానవుడు. మనిషి నిటారుగా నిలబడి నడవటం మొదలుపెట్టి 60 లక్షలు సంవత్సరాలు అవుతోందని, ఈ మధ్య అమెరికా శాస్త్రవేత్తలు నిర్ధారించారు. అయితే నిలబడి నడవటానికి గల కారణాలపై అన్వేషణ జరుపవలసివుందని ప్రకటించారు. తన మనోభావాలను ఎదుటివారితో చెప్పేప్రయత్నం నుంచి భాష పుట్టింది. భాష నుండి లిపి ఆవిర్భవించింది. అలాంటి తెలుగు అక్షరం పుట్టుక, వాడుక, పరిణామాలు గురించి, అంతర్భాగంగా సంస్కృతి, చరిత్రల నేపథ్యంలో గత దశాబ్దకాలంగా ప్రపంచంలో చాలాచోట్ల సభలు జరుగుతున్నాయి.

ప్రజల జీవనానికి మార్గ నిర్దేశకతగా కవిత్వం ఉన్న దశలో వచ్చిన పురాణాలూ, గ్రంథాలూ ప్రజలలో, అటు తరువాత సామాన్యజనంలో సైతం గొప్ప అలజడిని రేపాయి. ఆయా రచనలు, రచయితలూ అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు. ముద్రణా సౌలభ్యం లేని రోజులలో, అందరి నోళ్ళల్లో ప్రచారమవటానికి, సంక్షిప్తత ప్రధానంగా, వ్యాక రణాంశాలు, నిర్దేశించుకొని పద్యాలు సృష్టించబడ్డాయి. అందుకే "పద్యం" ఆంధ్రుల పొత్తు అయింది. తెలుగువారి ప్రత్యేకతగా వెలుగొందింది. పద్యాన్ని పగలగొట్టటానికి దుద్దుకర్రలు ఉపయోగించినా, ఎన్ని దుద్దుకర్రలు విరిగాయోకానీ పద్యం మాత్రం చెక్కుచెదరలేదు. పైగా మరింత అందాన్ని సమకూర్చుకొని, కొత్త సొబగులతో అలరారుతోంది.

వచన కవిత్వం ఊపు అందుకొన్నాక కవిత్వం రాయటం, కవిత్వం చెప్పటం, కవిగా అనిపించుకోవటం కోసం ఎందరెందరో ఆరాటపడ్డారు, పడుతున్నారు. తెలుగువారిలో ప్రతి ముగ్గురిలో ఇద్దరు కవులే అన్నంతగా రెచ్చిపోయారు. ఆ ఆరాటంలో, కవిత్వాన్ని ఒక వ్యసనంగా, కవిత్వాన్ని ఒక పూనకంగా మలచుకొన్నారు. సరస్వతీ మాత పూని అక్షరసేద్యం చేయిస్తుందని..... ఎవరిని పూనుతుందో, వారు పుట్టిన ప్రదేశం – ఆర్థిక పరిస్థితి – సమాజంలో స్థానం – మానసిక పరిస్థితి.... ఇత్యాది వాటికి అనుగుణంగా వస్తువుని, శిల్పాన్ని, శైలిని నిర్ణయిస్తుందని చెప్పుకోవచ్చు. ఈనాటికి ఆధునిక వచన కవిత్వస్థాయి ఏ దశకొచ్చిందంటే, ఒక వాక్యాన్ని రాయటం. దాన్ని ముక్కలుగా విరవటం, అదే కవిత్వమని అనుకోమనటం, ఒక ప్రయోగంగా చెప్పుకోమనటం..... 'కవి' అనిపించుకోవడానికి, ఉవ్విళ్ళూరుతూ, సర్వం కోల్పోవడానికి కూడా సిద్ధపడుతూ ధనం, పలుకుబడి ప్రయోగించి పురస్కారాలు, సన్మానాలు పొందటం....ఇత్యాది దుర్గం ధపు బురదలో కూరుకుపోయినా, అక్కడక్కడా కవితా పద్మాలు పుష్పిస్తూనే వున్నాయి. “వాక్యం రసాత్మకం” గానే కవిత్వపు సొగసులతో పరిమళిస్తున్నాయి.

1973వ సం॥లో నేను బందరు జైహింద్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నప్పుడు, 'తాతా వారిమాట తెలుగు మూట' అనే మకుటంతో వందల పద్యాలు రాశాను. ఆనాటి పెద్దకవులు, 'ఈ రోజుల్లో పద్యాలేంటి? పాత పద్ధతులు పట్టుకుని వ్రేళ్ళాడ కూడదు' అని కేకలేశారు. అప్పటికే, ఆధునిక వచన కవిత్వం అంటే ఇష్టపడే కుందుర్తి ఆంజనే యులు లాంటి కవులు, 'రామాయణ భారతాలు, మధ్యయుగాలనాటి ప్రబంధాలను చదవద్దు. నన్ను శ్రీశ్రీని చదవండి చాలు' అంటూ సందేశాలు పంపడం, 'శోడని రామాయణ రహస్యాలు' రాసిన గుంటూరు శేశేంద్ర శర్మ, 'కీర్తితోరణం' ఆంధ్రావనికి అందించిన ఇంద్రగంటి హనుమ శ్ఛాస్త్రి, ఛందోభూమికల సంపత్కుమార్ లాంటి సాంప్రదాయక పద్యంలో రాస్తున్న కవులు కూడా వచన కవిత్వ ప్రభావానికిలోనై రాయడం జరుగుతోంది. సరే పెద్దల హితబోధను, 'కుందుర్తి' అభిప్రాయాన్ని 'కామోసు' అనుకుని వచనకవిత్వం, మినీకవిత్వం నుండి ఇతర లఘురూపాలలో వస్తున్న కవిత్వాన్ని సృష్టించాను.

*ఆనాడు బుర్రకు తట్టని అంశాలు :*

1. ప్రాచీన కవిత్వం చదవడం వల్ల ప్రాచీనులుగా మారనక్కరలేదు.

2. కవిత్వాన్ని సృష్టించాలనుకునే కవులు ప్రాచీన కవిత్వంలో సిద్ధాంతాన్ని ఎంత బలంగా చెప్పారు? శాబ్దికమైన అధికారం ఎంత ఉంది? కవితాశక్తి ఎంత? అనే విషయాలను తులనాత్మకంగా అధ్యయనం చేయాలి.

3. కొందరు సాంప్రదాయక కవులు, ఆధునికయుగంలో వచనకవిత్వం రాయక పోతే గుర్తింపు ఉండదన్న దుర్దశకు చేరుకున్నారు.



పూర్వం కవిత్వాన్ని అర్ధం చేసుకోడానికి సంధులు, సమాసాలు, అర్ధతాత్పర్యాలు, పదచ్ఛేదన చేయడం, శబ్దానికి ప్రతిపదార్ధం చెప్పడంలాంటి వ్యాకరణాంశాలతో ఒక మార్గం ఉండేది. పూర్వం శబ్దం రాజ్యం చేసింది. నేడు అనుభూతి రాజ్యం చేస్తోంది. కవిత్వాన్ని అర్ధం చేసుకోవటానికి ముందు అనుభూతి కావాలి. వచన కవిత్వం మీద మమకారం ఉండాలి. కవి చెప్పదలచుకొన్న భావం అతని కవితలో ఎక్కడో ఒకచోట కనిపిస్తుంది. ఏదో ఒక పంక్తిలో తన భావాలను అందిస్తాడు. శ్రమతో సానుభూతితో అర్ధం చేసుకునే ప్రయత్నం చేద్దామను కున్నవారే వచనకవిత్వం జోలికి వెళ్ళాలి. కవి ఒకటనుకుంటే పాఠకుడు మరొకటి భావిస్తూ, వచన కవిత్వాన్ని అర్ధం చేసుకోవడంలో చాలా గందరగోళం ఏర్పడే అవకాశాలు లేకపోలేదు. ఏది ఏమైనా 'కవి' తను చెప్పదలచుకున్నది వాచ్యంగా కాకుండా, మరోరకంగా తిప్పి చెప్పే పద్ధతిని వ్యంగ్యం అయినా ధ్వని అయినా, ఇలా ప్రత్యక్షంగా కాకుండా ఇంకో మార్గంలో చెప్పడం ఉత్తమ కవిత్వ లక్షణం అనుకోవచ్చు.

'ఇది' కవిత్వం అని చెప్పడానికి మన దగ్గర వైమర్శిక కొలబద్దలు లేవు. కవిత్వాన్ని చదివే పాఠకుని సంస్కారం మీద కవితాస్థాయి ఆధారపడి ఉంటుంది. చదివినవారి హృదయం చలిస్తే ఉత్తమ కవిత్వం, పాషాణప్రాయంగా మారితే చెత్త కవిత్వం అనుకోవచ్చు. కవి అవడానికి కాకపోవడానికి, అలాగే సమాజానికి పనికివచ్చే కవిత్వానికి – పనికిరాకుండాపోయే కవిత్వానికి తేడాలుండవచ్చు. పూర్వం కవిత్వానికి శిల్పం ప్రాణమైతే, నేడు కవిత్వానికి వస్తువు ప్రాణమైంది. వస్తువుకే ప్రాధాన్యమిచ్చి, ఆధారంగా చేసుకుని, శిల్పాన్ని విస్మరించి కవి అవునా కాదా నిర్ణయిస్తున్నారు. కవిత్వంలో ఇది మంచిది కాదు.

*విమర్శలో గమనించ వలసిన అంశాలు :*

1. విమర్శలో ఆత్మీయత అనేది ఒక అంశం. కవి తీసుకున్న వస్తువుతో, నిర్వహిస్తున్న సంవిధానంతో ఉండే ఆత్మీయతను పట్టుకోలేని వాళ్ళు విమర్శకు అనర్హులు.

2. దుష్ట విమర్శలు దుష్ట సమీక్షలు కవుల్ని బతికించలేవు, చంపలేవు అనేది సాహిత్య చరిత్ర ఇప్పటికి రుజువు చేసిన సత్యం.

3. నేత్రాలని, మేధస్సుని క్షాళనం చేసుకొని విమర్శకుడిగా కలం విప్పాలి.

అనుభూతిని వైయుక్తకమైనటువంటిదానిగా మనం సంకుచిత పరచనక్కరలేదు. ఒక బలవంతుడు బాగా బలహీనుడ్ని కొడుతున్నాడనుకుందాం. అందరమూ ఒకే విధంగా స్పందించము. ఒకరు చాలా తీవ్రంగా స్పందిస్తారు. ఒకరు మనకెందుకులే పొమ్మనుకుంటారు. ఒకరు ఇంకా కొట్టాలి ఈ మాత్రం చాలదు అనుకుంటారు. ఈ అనుభూతులు దేనిమీద ఆధారపడి ఉంటాయి? ఈ ప్రపంచంలో జీవించే ప్రతి మనిషీ, తనకు తెలిసో తెలియకో ఒక వర్గ స్వభావాన్ని ఏర్పరచుకుంటాడు. అది మెలకువలోనో, సుషుప్తిలోనో ఉండొచ్చు. లేకపోతే ఆ

వర్గ స్వభావం అతనికి స్పష్టంగా తెలిసిఉండకపోవచ్చు. వర్గ స్వభావం లేకుండా రచన చెయ్యడాన్ని, పతనాన్ని కొనసాగించడాన్ని చేయలేకపోవడం ఎవరకూ చిక్కుపడని విషయం. ఈ మార్గంలో ఆలోచిస్తే పై 'కొట్టేవాడ్ని' సమర్ధించేవారు, 'మనకెందుకులే' అనుకునేవారు, 'ఇంకా కొట్టాలి' అనుకునేవారు – వారి చుట్టూ ఉన్నటువంటి జీవితం, మనజీవితం, మన నరాల ఇంపల్స్, అనేక సంగతులు మనల్ని ప్రభావితం చేస్తున్న మార్గాలు, ఇవన్నీ అను భూతిమీద పని చేస్తాయి. పెరుగుతున్న విధానంలో ప్రభావితం చేస్తున్న ఎవరి కారణాలు వారివి అవుతాయి. పై సంఘటన తీసుకుని కవిత్వం రాస్తే, 'ఇది చెత్త కవిత్వం' అని ఒకరంటే, 'అద్భుతం' అని మరొకడంటాడు. ఇలాంటి మానసిక కారణాల అంతరంతో విశ్వనాధ సత్యనారాయణని హృదయపూర్వకంగా మెచ్చుకున్నవారు త్రిపురనేని రామస్వామిని మెచ్చుకోలేరు. అలాగే రామస్వామిని మెచ్చుకున్నవారు విశ్వనాధని మెచ్చరు. ఎవరి 'జీవలక్షణం' వారిది!

*మరికొన్ని గమనించవలసిన అంశాలు :*

1. సమాజానికి ఏ పరిష్కారము చూపకుండా, ఏ దృక్పధము లేకుండా, తన్ను, తెగ్గొయి, చంపు లాంటి కవిత్వం – పరిష్కారం చెపితేనే కవిత్వమా? అంటున్నవారు.

2. సమాజం, పేదవాడు, రిక్షావాడు, వేశ్య, దళిత, మైనారిటీ వర్గాల గురించి రాస్తే ఆదరణ లభిస్తుందని కట్టుబాటు చేసుకొని వస్తున్న కవిత్వం – రాజకీయ నాయకులు ఎన్ని వర్గాలుగా చీలిపోతున్నారో, వారి తోకలల్లే చీలుతున్న కవులు.

కవిత ఎలా రాయాలనేది అనుభవం మీద తెలుస్తుంది. పట్టుదల, నిరంతర శ్రమ వల్ల నైపుణ్యంగల కవిగా మారొచ్చు. కవిలోపల ఆంతరంగిక జగత్తుకి, కవి రాస్తున్న కవిత్వానికి మమైక్యం కావాలి. కవిత్వమే తాను, తానే కవిత్వమైపోయే సమాధి స్థితిలోకి వెళ్ళాలి. తనలో తాను దగ్ధం కావడం, పసిబిడ్డలా మారడం 'కవి' అవడానికి ప్రాధమిక అర్హత. సమాజాన్ని తెలుసుకోవడానికి కొవ్వొత్తిలా మారితే తప్ప ప్రజల హృదయాలకు కవితా వెలుగులు చేరుకోలేవు.

దాదాపు అన్ని సాహితీ ప్రక్రియలలో 3 దశాబ్దాలగా రచనలు చేయడంవల్ల యువ కవులు, కవిత్వం రాయాలనుకుంటున్నవారు కొన్ని విషయాలమీద నా అభిప్రాయాలు అడుగుతున్నారు. ఈ సందర్భంగా వారికి నా భావాలు వివరించాను. నా ఆలోచనలో, అభిప్రాయం లో తప్పులున్నాయని పెద్దలు భావిస్తే మార్చుకోవటానికి సిద్ధంగా ఉన్నాను.

పై నాలుగు ముక్కలూ చదివి కవిత్వాన్ని సృష్టిస్తే ధన్యుణ్ణి!

ఈ పుస్తకంలోని కవిత్వాన్ని విశ్లేషించను, మీతోపాటు అనుభవించి పలవరించటానికి వస్తాను. పేజీ తిప్పండి .........



**తెలుగువారమండి**

తెలుగు భాష ఇది తెలుగు వేషమిది
తెలుగు సాహిత్యమిది తెలుగు సంస్కృతిదే
తెలుగు పద్యము అన్యభాషలోన కలదే?
తాతావారిమాట తెలుగుమూట

# నాటి కవులు

**తెలుగువారమండి**

తెలుగు 'అమ్మ' పిలుపు తెలుగు 'నాన్న' పలుకు
తెలుగు ఇంటి పేరు తెలుగు వంటి పేరు
తెలుగు బంధాలు వేరు జాతిలోన కలవే?
తాతావారిమాట తెలుగుమూట

# మైరావణ చరిత్రము

## మాడయ్య కవి

ఉ. చెప్పఁగరానిమాయల విచిత్రపురూపులు దాల్చి యింక వాఁ
డెప్పుడువచ్చునో యిటకు నేమతియుండినఁ గార్యమంతయుం
దప్పనుగాన రాఘవులు తద్దయుఁ గాంచువిధంబు గొబ్బునన్
జొప్పడఁ జెప్పఁడీ తెలియ సూనృతవర్తనులార నావుడున్

ఉ. మారుని మోహనాంబకముమాడ్కిని బ్రాణము లైదు నున్నబం
గారపుబొమ్మరీతిఁ దొలుకారు మెఱంగుల ప్రోకభంగి శృం
గారరసంబునం దొలఁకఁగట్టిన పువ్వులయెత్తురీతి న
న్నీరజగంధివచ్చి తగ నిల్చెను బ్రీతిని భర్తముందటన్

చ. దనుజ దురాత్మ నీకు నిఁకఁ దస్కరవృత్తినిజొచ్చి మాయలన్
దినకరవంశ్యులం దొడరి తెచ్చినపద్ధతిఁ బోవరాదు నా
ఘనతరవాలరోమమునఁ గట్టి జగంబులు మెచ్చ నిన్ను న
య్యనిమిషులెల్ల భీతి నిట కడ్డమువచ్చినఁ గావఁ జంపెదన్

ఒసపరియైన రాజనపు టోగిరమున్, మిరియంపు గూరలున్
గసగస లానవాలు కడుకమ్మని నెయ్యిని బిండివంటలున్
రసములు పాయసంబు మధురంపు ఫలంబులు నూరుగా యలున్
పసగల భక్తితో పసిడి పళ్లెరమందున బెట్టె నెంతయున్

**'బ్లడీ' ఫూల్**

గుండెను నడిపిస్తూ ఉత్సాహాన్ని కల్పిస్తూ
ఆలోచనిచ్చేది 'రక్తం' అయినపుడు
ఎరుపును చూచి భయపడతావెందుకు?!

–తాతా రమేశ్‌బాబు

1983వ సం॥ కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ మినీ కవితలపోటీలో తృతీయ బహుమతి



# శివకంచి మహత్యము

## దగ్గుపల్లి దుగ్గయ్య

మ. మకరందంబులఁ దొప్పఁ దోఁగి వికచన్మందారమాకంద చం
పకసౌరభ్యముఁ బూని లేఁజిగురుజొంపంబు ల్మోగిం జొచ్చి పా
యక మందానిలుఁ డెందుఁ గ్రుమ్మఱుఁ దపోవ్యాప్తిభ్రమత్తాపసీ
సకలాంగోదితఘర్మవారికణికాజాలంబు నింకించుచున్

ఉ. ము న్నొకనాటిరాత్రి కనుమూసినచోఁ గలవచ్చి వేడుకన్
నన్ను దృఢోపగూహనమునం గరఁగించి మొఱంగి చన్నయా
పిన్నది గాదె యీ యువతి పెక్కువ నొందిన దిప్డు నాటికిం
గన్నియగానఁ బ్రాయ మిది గామి నెఱుంగఁగరాదు గ్రక్కునన్

ఉ. కోమలి వింటివే యతఁడు కూరిమిపుత్రుండు నాకు మున్ను పెం
దామరమొగ్గలోన విదితంబుగ డాచినయట్టితేజమన్
మామక మించుకేని యనుమానము లే దిది తథ్య మిమ్మెయిన్
దామరసప్రసూతిచెయిదంబులు వట్టిలె నిట్టిచందముల్

చ. జిలిబిలిముద్దచేతలకు సిగ్గులనిగ్గులు వన్నెవెట్ట వే
నలి యరవీడుచుండఁ జరణంబులు తొట్రిలఁ గ్రాలుఁగన్నులం
దొలఁకెడుమందహాసములు తొంగలిఱెప్పలలోన డాఁగఁగా
నలికులవేణి యోసరిలె నల్లన పయ్యెద నోసరించున్

**సబల**

ఇష్టమైన నడక
ఆకాశంలో సగం
నింగినే వశం

–తాతా రమేశ్‌బాబు,అత్యాధునిక పదచిత్రాలు,1997

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=843**

* * *